పోలీస్‌స్టేషన్లా..? కాంగ్రెస్ పార్టీ ఆఫీసులా..

కాంగ్రెస్ ఆరు నెలల్లో చేసిన అభివృద్ధి శూన్యం : జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని, జూన్ 20: మంథని నియోజకవర్గంలోని పోలీస్‌స్టేషన్లను కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు మారుస్తూ తమ కనుసన్నల్లో పని చేసే వారికి మంథని నియోజకవర్గానికి ట్రాన్స్‌ఫర్ల మీద తీసుకువస్తున్నారని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆరోపించారు. గురువారం మంథనిలోని రాజగృహలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను రక్షించాల్సిన బాధ్యతలో ఉన్న కాళేశ్వరం ఎస్ఐ భవానిసేన్ అదే స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్‌పై అఘాయిత్యానికి పాల్పడడం చాలా బాధాకరమన్నారు. ఎస్ఐ భవానిసేన్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న టైంలోనూ మహిళపై లైంగిక దాడికి ప్రయత్నించగా, అధికారులు కేసు నమోదు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంత ఎమ్మెల్యే, మంత్రి సోదరుడు ఎస్ఐ దగ్గర రూ.20లక్షలు తీసుకొని కాళేశ్వరానికి పోస్టింగ్ ఇప్పించారని ఆరోపించారు. ఈ క్రమంలో స్టేషన్‌కు వచ్చే వారికి ఎస్ఐ మంత్రి, ఆయన సోదరుడి పేరును చెబుతూ బెదిరింపులకు పాల్పడే వారని విమర్శించారు.కానిస్టేబుల్‌పై ఎస్ఐ చేసిన అఘాయిత్యం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమున్న కాళేశ్వరానికి మాయని మచ్చగా మారిందన్నారు. దీనికి మంత్రి కుటుంబానిదే బాధ్యత అన్నారు. ఆనాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నట్టైంలో తన మాట వినడం లేదని కరీంనగర్ ఎస్పీగా పనిచేసిన రాజీవ్ త్రివేది అనే ఐపీఎస్ అధికారిని మంత్రి తండ్రి ట్రాన్స్‌ఫర్ చేయించారని గుర్తుచేశారు. ఎస్సీని అకారణంగా ట్రాన్స్‌ఫర్ చేయించడంపై ప్రజలు సైతం ఆందోళన చేశారన్నారు. ఆనాడు పోలీసులను అడ్డం పెట్టుకొని అనేక మందిని అసాంఘిక శక్తులు, మావోయిస్టుల పేరిట చంపారని, టీడీపీలో పని చేస్తున్న పుట్టపాక గ్రా మానికి చెందిన ఆప్జల్ అనే మైనార్టీ బిడ్డను కూడా చంపారని గుర్తు చేశారు. మంథని నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లు కాంగ్రె స్ పార్టీ కార్యాలయాలుగా మారుతున్నాయన్నారు. ఇటీవల మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఆ మండల జడ్పీటీసీ భర్త నృత్యాలు చేయడమే నిదర్శమన్నారు. కాంగ్రె స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఆరు నెలల్లో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, అవినీతి మాత్రం ఆకాశాన్ని తాకిందన్నా రు. పోలీస్‌స్టేషన్ల, అక్రమ దందాలకు ఇన్‌చార్జిలను పెట్టి బియ్యం, మట్టి, ఇసుక వం టి అక్రమ దందాలు చేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన అధికారులతోనే తనను చంపాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా నిర్విరామంగా పోరాటం చేస్తామని, మం థని నియోజకవర్గంలో రాజకీయ చైత న్యం వచ్చే వరకు తన పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, పూదరి సత్యనారాయణగౌడ్, బత్తుల సత్యనారాయణ, గర్రెపల్లి సత్యనారాయణ, కాయితీ సమ్మ య్య, సెగ్గెం రాజేష్, మాచీడి రాజుగౌడ్, గొబ్బూరి వంశీ, వేల్పుల గట్టయ్య, పెగడ శ్రీనివాస్, బాలయ్య పాల్గొన్నారు.

ప్రముఖ సినీ దర్శకుడు సంపత్ నంది జన్మదిన వేడుకలు

ఓదెల, జూన్ 20: ఓదెల గ్రామానికి చెందిన ప్రముఖ సినీ దర్శకుడు సంపత్ నంది జన్మదిన వేడుకలను ఓదెలలో చిన్ననాటి మిత్రులు, అభిమానులు గురువారం ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లను పంచారు. మల్లికార్జునస్వామి ఆలయంలో సంపత్ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. ఓదెల రైల్వే స్టేషన్ సినిమాతో పాటు పలు హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించి ఓదెల స్వగ్రామానికి గుర్తుంపు తెచ్చినట్లు పలువురు పేర్కొన్నారు. చిన్ననాటి మిత్రులు మూల ప్రేంసాగర్‌రెడ్డి, కనికిరెడ్డి సతీశ్, గడిగోప్పుల సంతోష్, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మేర్గు భీష్మాచారి, క్యాతం రాజేంద్రప్రసాద్, లక్ష్మణ్, సమ్మయ్య, విక్కీ, రాకేశ్ పాల్గొన్నారు.

WANTED TEACHERS
We require Teachers to teach 8th, 9th & 10th Classes **Hindi.** Attractive salary will be offer for right candidate.
Vishwa Bharathi High School
NTPC, RAMAGUNDAM
Cell: 998 998 9492

నమస్తే తెలంగాణ CLASSIFIED
EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

క్వార్టర్ల కేటాయింపు

గోదావరిఖని, జూన్ 20: సింగరేణి ఉద్యోగుల క్వార్టర్ల కేటాయింపు, ఇతర వివరాలు శాప్ ద్వారానే సేవలు అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు గురువారం సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో ఉద్యోగులకు సంబంధించిన క్వార్టర్ల కార్యకలాపాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. క్వార్టర్ల కేటాయింపు, ఖాళీలు, క్వార్టర్స్ సంబంధించిన అన్ని వివరాలను శాప్‌లో నమోదు చేయ నున్నట్లు వెల్ఫేర్ ఏజీఎం శ్రీనివాస్ ఏరియా అధికారులకు వివరించారు. ఇక్కడ పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఎస్ఈ సివిల్ వరప్రసాద్, ఎస్టేట్ అధికారి సాంబశివరావు, ఏరియా అధికారి వర్క్‌షాప్ జితేందర్ సింగ్, సీనియర్ పీఓ హన్మంతరావు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ధర్మారం,జూన్20: నర్సింహుపల్లి శివారులో జిల్లా పౌర సరఫరాల శాఖ టాస్క్ ఫోర్స్ బృందం 100 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకుంది. కొందరు ప్రజల నుంచి రేషన్ బియ్యం సేకరించి గ్రామ శివారులోని ఎల్లమ్మ దేవాలయం సమీపంలో పెద్ద ఎత్తున నిల్వ చేశారని సంబంధిత జిల్లా శాఖ అధికారులకు సమాచారం అందింది.దీంతో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. అక్కడ వంద క్వింటాళ్ల రేషన్ బియ్యం అని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాటిని వాటిని ఎవరు నిల్వ చేశారనే వివరాలు తెలియరా లేదు. ఎంఎల్ఎస్ పాయింట్ బియ్యం నిల్వ చేసినట్లు అధికారులు తెలిపారు.

కల్యాణోత్సవం

పెద్దపల్లిరూరల్, జూన్ 20: బొంపల్లిలో రంగనాయకుల స్వామి బ్రహ్మోత్సవాలు రెండు రోజులు గా నిర్వహిస్తున్నారు. గురువారం స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, జూలపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాఠకుల అనిల్ పాల్గొన్నారు.

తనిఖీలు.. జరిమానాలు

పెద్దపల్లి, జూన్20: పెద్దపల్లి పరిధిలోని హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్లలో ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాల పై మున్సిపల్ అధికారుల తనిఖీలు కొన సాగుతున్నాయి. నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత పాటించని హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లకు జరిమానాలు విధుస్తున్నారు. తనిఖీలలో భాగంగా గురు వారం పట్టణంలో పలు రెస్టారెంట్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించని, పరిశుభ్రంగా లేని పలు రెస్టారెంట్లకు రూ. 15వేలు జరిమానా విధించామని మున్సి పల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ తెలిపారు. తనిఖీలలో జూనియర్ అసిస్టెంట్లు డీ రమాకాంత్, పీ అనిల్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తా

- ఏ ఒక్క హక్కు కోల్పోకుండా ప్రతీది సాధిస్తాం
- పరిశ్రమ ఏదైనా నేను కార్మికుల పక్షమే
- కేశోరాం ఎన్నికల్లో విజయం కేసీఆర్‌కే అంకితం
- నమ్మకముంచిన కార్మికులకు రుణపడి ఉంటా
- పదవులున్నా.. లేకున్నా చివరి వరకు బీఆర్ఎస్‌లోనే
- బీ థర్మల్ ప్రాజెక్టు విషయంలో వెనక్కి తగ్గేది లేదు
- కొనసాగించాలి.. లేదంటే దాని స్థానంలో 1200 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలి
- బీఆర్ఎస్‌నేత, కేశోరాం గుర్తింపు సంఘం అధ్యక్షుడు కౌశికహరి
- 'నమస్తే' ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్‌నేత, కేశోరాం గుర్తింపు సంఘం అధ్యక్షుడు కౌశికహరి

'కార్మికుల హక్కుల సాధన కోసం ఎంతవరకైనా వెళ్తా. యాజమాన్యాలతో రాజీలేని పోరాటం చేసైనా సాధిస్తా. అది కేశోరాం అయినా, ఎన్టీపీసీ, సింగరేణి, ఎఫ్‌సీఐ అయినా పోరాడడం తప్ప నాకు మరో ప్రత్యామ్నాయం లేదు' బీఆర్ఎస్ నేత, కేశోరాం గుర్తింపు సంఘం అధ్యక్షుడు కౌశికహరి స్పష్టం చేశారు. గురువారం 'నమస్తే తెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాలో పూర్తిగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నాయకులున్నా, విజయం కోసం వారు ఎన్ని కుట్రలు పన్నినా ప్రతిపక్ష బీఆర్ఎస్ తరపున కేశోరాంలో కాంట్రాక్టు కార్మికుల కోసం పోటీ చేసి గెలుపొందడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్‌ల ఆధారంగా అర్హులకు పదోన్నతి కల్పిస్తామని, స్కిల్డ్ కార్మికులకు హైస్కిల్డ్ వేతనాలు, సెమీ స్కిల్డ్‌కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇప్పిస్తామని తెలిపారు. ఇంకా బోనస్, ప్రతినెలా 7న వేతనాలు, మెడికల్ అలవెన్సులు సహా ఏ ఒక్క హక్కు కోల్పోకుండా ప్రతీది సాధిస్తామని స్పష్టం చేశారు.

- కరీంనగర్, జూన్20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

ఇటీవల కేశోరాంలో మీరు విజయం సాధించడంపై మీ ఫీలింగ్?

మాది కార్మిక కుటుంబ నేపథ్యం. మా నాన్న ఏ థర్మల్ ఉద్యోగి. నేను కూడా జెన్‌కోలో ఉద్యోగినే. నేను 30 ఏళ్ల కిందే రామగుండం నుంచి రాజకీయ జీవితం ప్రారంభించిన. 20 ఏండ్ల కింద కొలువును వదులుకొని పూర్తిగా రాజకీయ జీవితంపైనే దృష్టిపెట్టిన. కార్మికులకు అండగా నిలబడిన. అప్పటి నుంచి ఇప్పటిదాకా పారిశ్రామిక క్షేత్రం కార్మికుల కుటుంబాల్లో ఒక సభ్యుడిగా ఉంటూ వారి హక్కుల సాధన కోసం పోరాటం చేస్తున్న. పెద్దపల్లి జిల్లాలో పూర్తిగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నాయకులున్నా, విజయం కోసం వారు ఎన్ని కుట్రలు పన్నినా ప్రతిపక్ష బీఆర్ఎస్ తరపున కేశోరాంలో కాంట్రాక్టు కార్మికుల పోటీ చేసి గెలుపొందడం చాలా సంతోషంగా ఉంది. కేశోరాం కార్మికులకు రుణపడి ఉంట. ఈ విజయం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కే అంకితం.

మీరు గతంలో 1500 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కారణం ఏమై ఉంటుంది?

నియోజకవర్గాల పునర్విభజన సమయంలో 2009లో రామగుండం నియోజకవర్గానికి అప్పుడే తొలిసారి జనరల్ స్థానం వచ్చింది. అది తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న కాలం. అప్పుడు ప్రజాబలం, యువకుల అభిమానంతో ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేశా. అప్పుడు కేవలం 1500 ఓట్ల మెజార్టీతో ఓడిపోయా.

రాజకీయ పార్టీలు మారతారనే అపవాదు ఎందుకొచ్చింది?

నేను ఏ పార్టీలో ఉన్నా ప్రజా పోరాటంలో ఉండాలని, నాకంటూ గుర్తింపు ఉండాలని కోరుకునే వ్యక్తిని నేను. అణగదొక్కాలనే నాయకత్వంతో నాకు సరిపోదు. నా సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం బీజేపీలోనే కొనసాగింది. అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నా పని తనాన్ని గుర్తించి పార్టీలోకి ఆహ్వానించిన్రు. పదవులు ఉన్నా, లేకున్నా చివరి వరకు ఇదే పార్టీలో ఉంట.

ఇటీవల గోదావరిఖనిలో కేసీఆర్‌ను కలిశారు. ఏం చర్చించారు?

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రిని గోదావరిఖనిలో కలిసే అవకాశం వచ్చింది. సుమారు గంటన్నర సమయం పాటు వర్తమాన రాజకీయాల గురించి కేసీఆర్ నాకు వివరించిండు. 'పార్టీలో హార్డ్ వర్క్ చేయి, తగిన ఆవకాశం కల్పిస్తానని' చెప్పిండు. అదే మాట ప్రకారం కేసీఆర్, కేటీఆర్ మీద ఉన్న నమ్మకంతో చివరి వరకు పార్టీలోనే కొనసాగుత.

ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుల కోసం గతంలో లాఠీ దెబ్బలు తిన్నారు కదా..? కార్మికులంటే ఎందుకంత ప్రేమ?

ఎన్టీపీసీ సంస్థ సుదర్ఘీకాలంగా కాంట్రాక్టు కార్మికుల హక్కులను కాలరాస్తున్నది. కాంట్రాక్టు కార్మికులకు సరైన వేతనం, ఉద్యోగ భద్రత లేదు. ఎన్నిసార్లు పెద్ద పెద్ద నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు గేట్ మీటింగ్ పెట్టినప్పటికీ యజమాన్యం నుంచి స్పందన లేదు. కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నరు. ఎన్నో సార్లు వారి సమస్యలు విని చాలా బాధపడేవాడిని. ఈ క్రమంలోనే ఓ రోజు అప్పటి హెచ్ఆర్ అధికారి మొండితనం మూలంగా కార్మికులు ఒక్కసారిగా తిరగబడగా, కార్మికులను రక్షించే క్రమంలో నేనే ముందుకెళ్లి లాఠీ దెబ్బలు తినాల్సివచ్చింది. కార్మికుల కోసం ఎట్టి పరిస్థితిల్లో వెనక్కి తగ్గేదిలేదు. అది కేశోరాం అయినా, ఎన్టీపీసీ, సింగరేణి, ఎఫ్‌సీఐ అయినా పోరాడడం తప్ప నాకు ప్రత్యామ్నాయం లేదు. పారిశ్రామిక ప్రాంతంలో ప్రమాద వశాత్తూ ఎక్కడైనా సంఘటిత, అసంఘటిత కార్మికుడు చనిపోతే నేను వెళ్లి యాజమాన్యాలతో కొట్లాడుత. కుటుంబసభ్యులకు ఉద్యోగం, మెరుగైన పరిహారం వచ్చే వరకు ఉద్యమం చేయడం ఎప్పటి నుంచో అలవాటుగా ఉంది. సమస్యల పరిష్కారం కోసం రామగుండంలో జరిగిన ప్రతి ఉద్యమం, సమ్మెలలో లెఫ్ట్ పార్టీలతో కలిసి పనిచేసిన.

సుదీర్ఘకాలంగా ప్రతిపక్ష పార్టీల్లోనే ఉంటున్నారు. మీ క్యాడర్ పరిస్థితి ఏంటి?

రామగుండం నియోజకవర్గంలోని 50డివిజన్లు, అంతర్గాం, పాలకుర్తి మండలాల్లో సుమారు 6వేల మందితో నా వ్యక్తిగత క్యాడర్ ఉంది. పదిహేనేండ్లుగా వారు నాతోనే ఉంటున్నరు. నేను అధికారపార్టీలో ఉన్నానా..? ప్రతిపక్షంలో ఉన్నానా..? అని కాకుండా, నేను ఎటు ఉంటే అటు వస్తున్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు పడుతున్నా నాపై అభిమానంతోనే నా వెంటే ఉంటున్నరు. వారి కుటుంబాలకు నేను రుణపడి ఉన్న.

అంతర్గాం, పాలకుర్తి రైతులతో అనుబంధం ఎలా ఉన్నది?

రామగుండం నియోజకవర్గంలో పరిశ్రమలతో పాటు అంతర్గాం, పాలకుర్తి మండలాల్లో గ్రామాల్లో రైతులతో ఎంతో అనుబంధం ఉన్నది. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురైన ఏడు గ్రామాల రైతుల భూములకు పరిహారం చెల్లింపు కోసం పోరాటం చేసి. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో జరిగిన అవకతవకలపై ముంపు బాధితులతో కలిసి సుదీర్ఘ ఉద్యమం చేసిన. రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా ప్రయత్నం చేసిన. రెండు మండలాల్లో చాలా మంది రైతు కుటుంబాలకు అండగా ఉంటూ ముందుకెళ్తున్నం.

కేశోరాం కార్మికుల ప్రయోజనాల కోసం ఏం చేస్తారు?

కేశోరాంలో ఇప్పుడు యాజమాన్యం మార్పు జరిగింది. గతంలో బీకే బిర్లా గ్రూపులో ఉన్న సంస్థ, ప్రస్తుతం అల్ట్రాటెక్‌లోకి వెళ్లింది. మొత్తం 809 మంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు. కార్మికులకు, కార్మికుల కుటుంబాలకు మంచి వేతనాల కోసం పోరాడుత. మొదట డిమాండ్ నోటీస్ అందజేసి, ఒక్కొక్కటిగా పరిష్కరిస్త. మా ప్యానల్ తరపున మాదాసు శ్రీనివాస్‌ను ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నరు. కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాల కోసం యాజమాన్యపై రాజీలేని పోరాటం చేస్తం. ఈఎస్ఐ, పీఎఫ్‌ల ఆధారంగా అర్హులకు పదోన్నతి కల్పిస్తం. స్కిల్డ్ కార్మికులకు హైస్కిల్డ్ వేతనాలు, సెమీ స్కిల్డ్‌కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇప్పిస్తం. ఇంకా బోనస్, ప్రతినెలా 7న ఏ ఒక్క హక్కు కోల్పోకుండా ప్రతిది సాధిస్తం. సుదీర్ఘకాలం కేశోరాం కార్మికసంఘానికి నాయకత్వం వహించిన. యాజమాన్యంతో ఏవిధంగా మాట్లాడి హక్కులు సాధించాలన్నది నాకు తెలుసు.

మీ ముందున్న లక్ష్యం ఏమిటి?

రామగుండం నియోజకవర్గానికి గుండెకాయ లాంటి బీ థర్మల్ కేంద్రాన్ని మూసివేయాలని కుట్ర జరుగుతుంది. పాత కర్మాగారమని, జీవితకాలం అయిపోయిందని, ఉత్పత్తి నష్టం పేరుతో పలు కారణాలు చూపి క్లోజ్ చేయాలని జెన్‌కో యాజమాన్యం చూస్తున్నది. ఇంకా ఇక్కడి కార్మికులను, ఇంజినీర్లను ఇతర ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నది. రామగుండంలో తక్కువ ధరకు బొగ్గు, సమీపంలో గోదావరి నది, భూమి అందుబాటులో ఉన్నయి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీపీసీపై ఆధారపడకుండా, ఇక్కడి నిరుద్యోగులు, జెన్‌కో ఉద్యోగుల ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన బీ థర్మల్ కేంద్రం ఇక్కడే కొనసాగాలని రామగుండం యువకులు, మహిళలతో కలిసి పోరాటం చేస్త. బీ థర్మల్ కేంద్రం స్థానంలో, గతంలోఒప్పుకున్నట్లు 600మెగావాట్ల2యూనిట్లు 1200 మెగావాట్ల విద్యుత్‌కేంద్రం ఏర్పాటుకు ఉద్యమిస్త.

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

పెద్దపల్లి కమాన్ : ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ధర్మారం :విద్యార్థికి మాత్రలు వేస్తున్న ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ

పెద్దపల్లి కమాన్, జూన్ 20 : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయించి, వారికి నులి పురుగుల నుంచి రక్షణ కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి ప్రగతినగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డితో కలిసి అరుణశ్రీ విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు అందించారు. జిల్లాలోని 2,27,251 మంది పిల్లలకు నులి పురుగుల నివారణ మందులు అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నేడు మాత్రలు తీసుకోని విద్యార్థులకు ఈనెల 27న మరోమారు పంపిణీ చేస్తామని తెలిపారు. కమిషనర్ వెంకటేశ్, డీఎంహెచ్‌వో కె ప్రమోద్‌కుమార్, డీఈవో డీ మాధవి, డీఐఈవో కల్పన, జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి రంగారెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి మేరాజ్ మహ్మద్, ఎంఈవో సురేందర్, పాఠశాల హెచ్ఎం టి. అరుణ, మెడికల్ డాక్టర్ మమత, డాక్టర్ కీర్తన, ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్ జ్యోతి పాల్గొన్నారు.

మంథని, జూన్ 20: మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమా సురేశ్ రెడ్డి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్స్ వీకే. రవి, కొట్టే రమే శ్, హెచ్ఎం సుమలత, మెడికల్ ఆఫీసర్ సృజన్, సీహెచ్‌వో సంపూర్ణ దేవి, హెచ్ఈవో ఉమాదేవి, ఆశ కార్యకర్తలు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

ధర్మారం,జూన్20: నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో ధర్మారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి సుస్మిత ,ఎంఈవో ఛాయాదేవి, పీహెచ్ఎన్ విజయ లలిత,సూపర్ వైజర్ జయ,హెల్త్ అసిస్టెంట్ అట్ల దామోదర్ రెడ్డి,ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్యోతినగర్, జూన్ 20: ఎన్టీపీసీ టీటీఎస్‌లోని సచ్‌దేవ ఎక్స్‌లెన్స్ పాఠశాలలో నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ జ్ఞాన చంద్, మెడికల్ ఆఫీసర్ ఎండీ సాదిక్ పాషా, సూపర్‌వైజర్ సమ్మయ్య, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, యూపీ హెచ్‌సీ రామగుండం, ఎన్టీపీసీ దవాఖాన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్,జూన్ 20: గర్రెపల్లిలోని గురుకుల పాఠశాలలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, పీహెచ్‌సీ వైద్యులు అనుదీప్, రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ శ్రీ, ఎంపీటీసీ అనూష, కార్యదర్శి ప్రశాంత్, ఏఎన్ఎం జమునా రాణి, ఉన్నారు.

రైతులకు అవగాహన

పెద్దపల్లిరూరల్, జూన్ 20: కొత్తపల్లిలోని రైతు వేదికలో గురువారం ఏవో కాంతాల అలివేణి అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. భూసార పరీక్షలు చేయించుకొని, ఫలితాలకు అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. ఏఈవో కల్పన, ఎరీస్ కంపెనీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సుధాకర్, మునీందర్, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన ఈపీ ఆపరేటర్ ట్రైనీ డ్రైవింగ్ పరీక్షలు

రామగిరి, జూన్ 20: ఈపీ ఆపరేటర్ ట్రైనీ (కేటగిరి-5) ఉద్యోగ నియామకాలకు సంబంధించి సింగరేణి సంస్థ అంతర్గత అభ్యర్థుల కోసం స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియంలో ఆర్జీ-2,3, ఏపీఏ ఏరియాల అభ్యర్థుల కోసం మూడు రోజులుగా సాగుతున్న డ్రైవింగ్ నైపుణ్యత పరీక్షలు గురువారం ముగిశాయి. ఈ పరీక్షల్లో మొత్తం 337 మంది అభ్యర్థులకు గానూ 308 మంది హాజరయ్యారని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులు ఈనెల 30న నిర్వహించనున్న రాత పరీక్షకు హాజరు కావల్సి ఉంటుందన్నారు.

ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి , జూన్20: ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ధరణి పెండింగ్ దరఖాస్తులపై అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ తో కలిసి కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు అనుగుణంగా బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రభుత్వ భూములను ప్రొహిబిటెడ్ జాబితాలో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగడానికి వీలులేదని, నియంత్రణకు తహసీల్దార్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనిఆదేశించారు. నకిలీ విత్తనా విక్రయాలపై నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవోలు బీ గంగయ్య, వీ హనుమా నాయక్, తహసీల్దార్లు డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పా